



హనుమంతుపురంలో మరుగుదొడ్ల వివరాలు సేకరిస్తున్న అధికారులు (ఫైల్)

ఆ రూ.17 లక్షలు.. ఏం చేశారు?

- అభివృద్ధి పనులకే వినియోగించారా?
- ఆర్.హెచ్.పురం పంచాయతీలో వివాదం
- విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): సంతబొమ్మాళి మండలం రుంకు హనుమంతు(ఆర్.హెచ్)పురం పంచాయతీలో 14, 15వ ఆర్థిక సంఘం నిధులు.. రూ.17లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులపై విజిలెన్స్ అధికారుల విచారణ చర్చనీయాంశంగా మారింది. సర్పంచ్ ఎన్ని మన్మధరావు పంచాయతీ నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డారని గ్రామానికి చెందిన కొందరు విజిలెన్స్ అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన విజిలెన్స్ ఎస్పీ బర్ల ప్రసాదరావు ఆర్‌హెచ్‌పురం పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులపై విచారణకు ఆదేశించారు. ఈమేరకు విజిలెన్స్ సీఐ సింహాచలం, ఏఈ ప్రేమ్‌కుమార్, అసిస్టెంట్ సబ్‌రిజిస్ట్రార్ చల్ల ఎర్రన్నాయుడు, హెచ్‌సీ కామేశ్వరరావు శుక్రవారం విచారణ చేపట్టారు. పంచాయతీ పరిధిలో 14, 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా మంజూరైన పనులను పరిశీలించారు. రుంకు గ్రామంలో రూ.6లక్షలతో వేసిన కంకర రోడ్డుకు కొలతలు తీశారు. హనుమంతుపురంలో పెద్దచెరువుకు రూ.2లక్షలతో వేసిన కంకర రోడ్డును, రూ.6లక్షలతో నిర్మించిన సీసీ డ్రైనేజీ, రూ.2 లక్షలతో నిర్మించిన రచ్చబండ, పాఠశాల వద్ద రూ.లక్షతో నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించారు. ఎం-బుక్‌లో నమోదు చేసినవాటిని, క్షేత్రస్థాయిలో ఉన్న కొలతలను విజిలెన్స్ ఏఈ ప్రేమ్‌కుమార్ సేకరించారు. మండల ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల నుంచి కూడా వివరాలు సేకరించారు. పంచాయతీ పరిధిలోని పదికిపైగా తాగునీటి బోరులను పరిశీలించాల్సి ఉంది. ఎం-బుక్ ప్రకారం బోరుల లోతును మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. ఈ విషయమై విజిలెన్స్ అసిస్టెంట్ సబ్‌రిజిస్ట్రార్ చల్ల ఎర్రన్నాయుడు వద్ద ప్రస్తావించగా.. ఆర్.హెచ్.పురం పంచాయతీలో రూ.17లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై విచారణ చేపట్టామన్నారు. ఇంకా పది బోర్లను పరిశీలించాల్సి ఉందని, విచారణ పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.



శ్వేతగిరిపై వేణుగోపాల స్వామి



శాలిహుండంలో భక్తుల రద్దీ



వైభవంగా వేణుగోపాలుని యాత్ర

గార, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): భీష్మ ఏకాదశి పర్వదినం వేళ.. శాలిహుండం (శ్వేతగిరి).. భక్తజన సంద్రమైంది. వేణుగోపాల స్వామి చక్రతీర్థస్నానాన్ని కనులారా వీక్షించేందుకు.. వంశధారలో పవిత్ర స్నానాలాచరించి కొండపై కొలువైన స్వామిని దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కొండపై మార్గం, ఆలయ ఆవరణతోపాటు.. వంశధార నదీ తీరం.. భక్త జనంతో కిక్కిరిసిపోయింది. అంతటా ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

6లో

చెట్లతాండ్రలో అరటి గెలల సంబరం

6లో

గోపాలపెంటలో రాములమ్మ జాతర



నరసన్నపేట : గోపాలపెంటలో రాజులమ్మ పేరంటాలు వద్ద అరటిగెలల సందడి..

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

గుజరాతీపేట, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యాసంవత్సరానికిగాను 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లీషు మీడియంలో ప్రవేశించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయాధికారి ఎస్.బాలాజీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 'ఈ నెల 7 నుంచి మార్చి 6లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఐదో తరగతిలో చేరే విద్యార్థులకు ఏప్రిల్ 4న ఉదయం 10 నుంచి 12 వరకూ, ఇంటర్‌లో చేరే విద్యార్థులకు అదేరోజు మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకూ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తాం. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి మార్కులు ఆధారంగా సీట్లను కేటాయిస్తాం. ఐదవ తరగతికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 2012 సెప్టెంబరు ఒకటి నుంచి 2016 ఆగస్టు 31 మధ్య జన్మించిన వారై ఉండాలి. ఓసీ, బీసీ, ఎస్సీ కన్వర్టడ్ క్రిస్టియన్(బీసీ-సీ) విద్యార్థులు 2014 సెప్టెంబరు 1 నుంచి 2016 ఆగస్టు 31 మధ్య జన్మించిన వారు అర్హులు. ఇంటర్‌లో ఎస్సీ 75 శాతం, బీసీ-సీ 12 శాతం, ఎస్టీ 6 శాతం, బీసీ 5 శాతం, ఇతరులకు 2 శాతం సీట్లు కేటాయిస్తాం. ఇతర సమాచారం కోసం 9701736862, 9000314209, 08942-279926 నెంబర్లకు సంప్రదించాల'ని జిల్లా సమన్వయాధికారి బాలాజీ కోరారు.

'వంశధార' ఎస్ఈగా తిరుపతిరావు

హిరమండలం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): వంశధార ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పి.వి. తిరుపతిరావు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ నుంచి శ్రీకాకుళం వంశధార సర్కిల్ కార్యాలయానికి శనివారం ఉత్తర్వులు అందాయి. ప్రస్తుతం తిరుపతిరావు విజయనగరం జిల్లా తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు ఉపకార్యనిర్వహణ ఇంజనీర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో వంశధార కుడికాలువ పరిధిలో హిరమండలం వద్ద వయోడెక్టు నిర్మాణ సమయంలో ఏఈ, డీఈగా కూడా బాధ్యతలు నిర్వహించారు. వంశధార ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉందని గొట్టాబ్యారేజీ అభివృద్ధికి, వంశధార రిజర్వాయర్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తిరుపతిరావు తెలిపారు. సోమవారం బాధ్యతలు చేపట్టనున్నట్టు వెల్లడించారు. ఇప్పటివరకు టీటీపీఆర్ ఎస్ఈ కె.వి.ఎన్.స్వర్ణకుమార్.. వంశధార సర్కిల్ ఎఫ్ఏసీ ఎస్ఈగా బాధ్యతలు నిర్వహించేవారు.

ఆర్అండ్‌బీ అతిథిగృహాల సేవలేవీ?

- నిరుపయోగంగా భవనాలు
- కొన్నిచోట్ల శిథిలావస్థకు చేరిన వైనం

8లో

అటవీ ఉత్పత్తులు.. తగ్గుతున్నాయ్!



మెళియాపుట్టిలో పోడు భూమిగా మారిన అటవీ ప్రాంతం

- మెళియాపుట్టి మండలంలో ఒకప్పుడు అధికంగా ఉండే నరమామిడి చెట్లు ఇప్పుడు కనుమరుగయ్యాయి. పదేళ్ల కిందట అధికంగా కుడ్డబ, దీనబందుపురం, నాయుడుపోలూరు తదితర గ్రామాల సమీపాన కొండల్లో ఏటా 50 క్వింటాళ్ల వరకూ నరమామిడి చెక్కను జీసీసీ సిబ్బంది కొనుగోలు చేసేవారు. 2018లో సంభవించిన తితలీ తుఫాన్ ప్రభావంతో చెట్లన్నీ నెలకొరిగాయి. గత ఐదేళ్లుగా అటవీశాఖ ద్వారా కొండల్లో మొక్కలు నాటడం లేదు. దీంతో నరమామిడి చెట్లు కనుమరుగయ్యాయని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- తితలీ తుఫాన్ సమయంలో నేలకొరిగిన చెట్లు
- గత ఐదేళ్లుగా నాటని మొక్కలు
- గిరిజనులకు తప్పని ఆర్థిక ఇబ్బందులు

మెళియాపుట్టి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి)

అడవుల్లో సహజ సిద్ధంగా లభ్యమయ్యే ఉత్పత్తులు తగ్గుతున్నాయి. జిల్లాలోని మెళియాపుట్టి, నందిగాం, టెక్కలి, పాతపట్నం, మందస, కొత్తూరు, హిరమండలం, మండలాల పరిధిలో అధికంగా అటవీ ఉత్పతుల సేకరణ జరిగేది. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఔషధ మొక్కలు నాటి వాటి ద్వారా గిరిజనులకు ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టేవారు. జీసీసీ ద్వారా అటవీ ఉత్పత్తులు సేకరించేవారు. అయితే అడవుల్లో గతంలో ఉన్న ఔషధ మొక్కలు, చెట్లు ప్రస్తుతం కనిపించటం లేదు. ప్రకృతి వైపరీత్యాలతో చాలా చెట్లు నేలకొరిగాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో గత ఐదేళ్లు అటవీశాఖ అధికారులు కనీస స్థాయిలో మొక్కలు నాటలేదు. మరోవైపు కొంతమంది గిరిజనులు పోడు వ్యవసాయం చేసేందుకు చెట్లను నరికేస్తున్నారు. దీంతో విప్ప, నరమామిడి చెక్క, ఉసిరి, అడ్డాకులు, కొండ తామర జిగురు తదితర చెట్లు కనుమరుగయ్యాయి. ప్రస్తుతం అధికంగా కుంకుళ్లు, చింతపండు, కొండచీపుర్లు మాత్రమే గిరిజనుల నుంచి జీసీసీ అధికారులు సేకరిస్తున్నారు. విప్ప పంట ద్వారా గిరిజనులకు అధికంగా ఆదాయం వచ్చేది. ప్రస్తుతం విప్ప పంట లేక.. జీసీసీ అధికారులు కొనుగోలు చేయడం లేదు. అలాగే అటవీ ప్రాంతాల్లోని చెట్లకు ఉన్న తేనె పట్టుల నుంచి తేనె సేకరించి ఇతర రాష్ట్రాలకు తరలించేవారు. తుపాన్ల కారణంగా చెట్లు నేలకొరగడంతో తేనెటీగల పట్లు ఎక్కడా కనిపించడం లేదు. దీంతో తేనె సేకరణ తగ్గింది. అలాగే పదేళ్ల కిందట జిల్లా నుంచి 5వేల క్వింటాళ్ల వరకూ జీసీసీ ద్వారా నరమామిడి

(మిగతా 6వ పేజీలో..)



అటవీ ఉత్పత్తులపై అవగాహన కల్పిస్తున్న జీసీసీ అధికారులు (ఫైల్)

ఇవేం ప్లాట్లు?

- సుడా వెంచర్‌లో స్థలాలు విభజించకుండానే డ్రా
- కనీసం చదును కూడా చేయలేదు
- రోడ్లు, కాలువల ఊసేలేదు
- దరఖాస్తుదారుల్లో ఆందోళన
- అధికారుల తీరుపై విమర్శలు



బొడ్డపాడు గ్రామంలో సుడా అప్రూవల్ స్థలం ఇదీ..

పలాస, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి):

'ఆలూ లేదు.. చూలూ లేదు.. కొడుకు పేరు సోమలింగం' అన్న సామెత శ్రీకాకుళం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(సుడా)కి అచ్చంగా సరిపోతుంది. పలాస- కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని బొడ్డపాడు గ్రామ రెవెన్యూ వద్ద 150 ఎకరాల్లో ఎన్టీఆర్ టౌన్‌షిప్ పేరుతో సుడా యంత్రాంగం భారీ వెంచర్ వేసింది. ఉద్యోగులు, సామాన్య ప్రజల కోసం మొత్తం మూడు విభాగాల్లో ప్లాట్లు వేస్తున్నట్లు ప్రకటించి బ్రోచర్లు విడుదల చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 'జగనన్న టౌన్‌షిప్' పేరుతో భూ సేకరణ చేయగా, ప్రస్తుతం దాన్ని 'ఎన్టీఆర్ టౌన్‌షిప్'గా పేరు మార్పు చేశారు. కొద్ది రోజుల కిందట దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఫోన్‌ద్వారా సమాచారం ఇచ్చి టౌన్‌షిప్ స్థలానికి రప్పించారు. లాటరీ పద్ధతిపై ప్లాట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించడంతో దరఖాస్తు చేసుకున్నవారు, చేయని వారు సైతం వందల సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. డ్రా విషయంలో నిబంధనలు పాటించకపోవడంతో దరఖాస్తుదారులు ఆందోళన చేశారు. దీంతో మొత్తం లాటరీ ప్రక్రియను నిలుపుదల చేసి అందరికీ ప్లాట్లు ఇస్తున్నట్లు ప్రకటించి చేతులు దులుపుకొన్నారు.

- సుడా అధికారుల తీరుపై మొదటి నుంచే తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా ప్రైవేటు వెంచర్లు వేస్తేనే ఎంతో అట్టహాసం చేస్తారు. రహదారులు, కాలువలు నిర్మించడంతోపాటు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తారు. ప్లాట్ల వద్ద రాళ్లకు రంగులు వేసి ఎంతో ఆకట్టుకునేలా మారుస్తారు. అదే ప్రభుత్వమే నేరుగా రంగంలోకి దిగి ప్లాట్లు విక్రయిస్తే ఆ తంతు ఏ విధంగా ఉండాలి. కానీ, సుడా మాత్రం వీటిని పట్టించుకోలేదు సరికదా స్థలాన్ని కూడా చదును చేయించలేకపోయింది. 80 అడుగుల ప్రధాన రహదారి, లోపల 40 అడుగుల రహదారి అంటూ ప్రచారం చేశారే తప్ప చిన్న

(మిగతా 6వ పేజీలో..)



టౌన్‌షిప్ ముఖద్వారం పనులు ఇలా..

వైభవంగా వేణుగోపాలుని యాత్ర

- శ్వేతగిరికి పోటెత్తిన భక్తులు
- వంశధారలో చక్రస్నానాలు


కొండపైకి వెళ్తున్న భక్తులు


వేణుగోపాలుని ఆలయం వద్ద భక్తులు


వేణుగోపాల స్వామికి క్షీరాభిషేకం

గార, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): శాలిహుండం (శ్వేతగిరి) వేణుగోపాలుని యాత్రకు భక్తులు పోటెత్తారు. స్వామి వారి దర్శనానికి వేకువజాము నుంచే భక్తులు బారులు తీరారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తజనంతో శాలిహుండం పరిసర ప్రాంతాలు కిక్కిరిశాయి. ఏటా భీష్మ ఏకాదశి రోజున ఇక్కడ పెద్ద ఎత్తున యాత్ర జరుగుతుంది. వంశధార నదికి సమీపంలో శ్వేతగిరిపై శతాబ్దాల చరిత్ర గల కాళీయమర్దన వేణుగోపాల స్వామి వారి ఆలయం ఉంది. దీంతో పాటు వీర వసంత ఈశ్వర స్వామి, అయ్యప్ప, అభయాంజనేయ స్వామి, లక్ష్మీనరసింహ స్వామి, దత్తాత్రేయ స్వామి వారి ఆలయాలు ఉన్నాయి. భీష్మ ఏకాదశి సందర్భంగా ఈ ఆలయాలను భక్తులు దర్శించుకున్నారు.

వంశధారలో చక్రస్నానం..

వివిధ ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు శుక్రవారం రాత్రికే శాలిహుండం చేరుకున్నారు. కొండ వద్ద రాత్రి బస చేసి.. శనివారం వేకువ జామున వంశధార నదికి వెళ్లి పవిత్ర స్నానాలు ఆచరించి...స్వామి వారిని దర్శించుకున్నారు. పోలాకి, నరసన్నపేట తదితర ప్రాంతాల భక్తులు వంశదార నది మీదుగా కొండపైకి చేరుకున్నారు. వేకువజామున స్వామి వారికి ట్రస్ట్ బోర్డు చైర్మన్ సుగ్గు మధురెడ్డి దంపతులతో పాటు పెద్దలు, అర్చకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించారు. ఆ తరువాత ఊరేగింపుగా స్వామిని వంశధార నదికి తీసుకెళ్లి... చక్రస్నానాలు చేయించారు. అదే సమయంలో వేలాది మంది భక్తులు నదిలో స్నానాలు ఆచరించారు.

ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చే భక్తుల వాహనాలను బోరవానిపేట వద్ద, ఇటు వైపు పూసర్లపాడు వద్ద నిలిపివేశారు. భక్తుల కోసం కొండపైన బూరవెల్లి, బోరవానిపేట, గార తదితర గ్రామాలకు చెందిన భగవాన్ సత్యసాయిబాబా భజన మండలి భక్తులు మజ్జిగ, మంచినీరు అందజేశారు. పూసర్లపాడు మామిడితోటలో స్థానికులు అన్న ప్రసాద వితరణ చేశారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 250 మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్టు సీఐ పైడపునాయుడు, గార ఎస్.ఐ. జనార్ధన్ తెలిపారు. వీర వసంత ఈశ్వర స్వామి వారి వ్యవస్థాపక ధర్మకర్త మహేంద్రాడ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ శాఖ ఏఈ కె.కమల హాసన్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.


చక్రస్నానానికి వెళ్తున్న వేణుగోపాలుడు

ఆకట్టుకున్న సైకత శిల్పం

భీష్మ ఏకాదశిని పురస్కరించుకుని ఎల్ఎన్‌పేట గ్రామంలోని పెద్ద ఒడియా బ్రాహ్మణ వీధిలో గ్రామస్థులు తరుణీ ప్రసాద్ మిశ్రో శ్రీకృష్ణుని రూపంలో ఏర్పాటు చేసిన సైకత శిల్పం ఆకట్టుకుంది. గ్రామంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి భక్తులు పూజలు, భజనలు చేశారు.

-ఆంధ్రజ్యోతి, ఎల్.ఎన్.పేట



చెట్లతాండ్రలో అరటి గెలల సంబరం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): చెట్లతాండ్ర గ్రామంలో అరటి గెలల సంబరం ఘనంగా జరిగింది. భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఆవరణలో భక్తులు వందలాది అరటి గెలలను కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు ఒడిశా రాష్ట్రం నుంచి వేలాది మంది భక్తులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు ప్రతి రోజూ భక్తులు దర్శించుకొని అరటి గెలలు కట్టడం ఆనవాయితీ. ● అరటి గెలల కోసం సింహద్వారం వద్ద ఏర్పాటు చేసిన పందిరి ఒక్కసారి మధ్యాహ్న సమయంలో కూలిపోయింది. ఎక్కువగా అరటి గెలలు కట్టడంతో ఒక్కసారి పడి పోయింది. అయితే ఆ సమయంలో పంది రి కింద ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



వైభవంగా ఆదిత్యుని కళ్యాణం

అరసవల్లి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ప్రత్యక్షదైవం, ఆరోగ్యప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారికి మాఘ శుద్ధ ఏకాదశి (భీష్మ ఏకాదశి)ని పురస్కరించుకుని శనివారం ఘనంగా కల్యాణం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో వై.భద్రాజీ, అర్చకులు ఇప్పిలి సాందీపశర్మ తదితరులు పాల్గొన్నారు.



గోపాలపెంటలో రాములమ్మ జాతర

నరసన్నపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): గోపాలపెంట గ్రామంలో భీష్మ ఏకాదశి సందర్భంగా శనివారం నిర్వహించిన రాములమ్మ పేరంటాలు జాతరకు భక్తులు పోటెత్తారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. రాములమ్మ పేరంటాలకు చీర, జాకెట్, గాజులు సమర్పించారు. ఆలయ ఆవరణలో వందలాది అరటి గెలలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

నదిలో పవిత్ర స్నానాలు..

ఇదిలా ఉండగా గార మండలం సాలిహుండాం యాత్ర సందర్భంగా గోపాలపెంట గ్రామ సమీపంలో వంశధార నదిలో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి కాళీయమర్దన వేణుగోపాల స్వామిని దర్శించుకున్నారు.


నరసన్నపేట: గోపాలపెంట వద్ద వంశధార నదిలో పుణ్య స్నానాలు చేస్తున్న భక్తులు


బైక్ ర్యాలీతో కుంభమేళాకు బయలుదేరిన నారువా గ్రామస్థులు

కుంభమేళాకు నారువా గ్రామస్థులు

రణస్థలం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ప్రయాగరాజ్‌లో జరుగుతున్న కుంభమేళాకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వెళుతున్నారు. రణస్థలం మండలం నారువ గ్రామం నుంచి ఐదుగురు యువకులు ద్విచక్ర వాహనాలపై శనివారం రాత్రి కుంభమేళాకు బయలుదేరారు. గత ఏడాది ఈ ఐదుగురు సైకిళ్లపై తిరుపతికి వెళ్లారు. ఈ క్రమంలో చిత్తూరు జిల్లా పుంగనూరులో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచర వర్గం వీరిపై దాడి చేసిన సంగతి తెలిసినదే. అదే బృందంలోని మాజీ సర్పంచ్ నింద్రబంగి రామకృష్ణ ఆధ్వర్యంలోని ఐదుగురు బైక్ ర్యాలీగా కుంభమేళాకు బయలుదేరారు. చంద్రబాబునాయుడు సీఎం కావడంతో ఈ మొక్కు తీర్చుకుంటున్నట్టు వెల్లడించారు.

ఘనంగా మట్టచ్చమ్మ జాతర

బూర్జ, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): కోరిన కోర్కెలు తీర్చే మట్టచ్చమ్మ పేరంటాలు త్రిరాత్రి ఉత్సవాలు శనివారం కాళపర్తిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏటా భీష్మ ఏకాదశి రోజున మట్టచ్చమ్మ పేరంటాలు యాత్ర నిర్వహిస్తారు. ఈ జాతరకు నెల్లిపర్తి, ఓవీపేట, గుత్తావల్లి, లాభాం నారాయణపురం, జీకేవలస, కొరపాం, నిమ్మతొర్లాడ తదితర గ్రామాలతో పాటు ఆమదాలవలస మండలంలోని వేలాది మంది భక్తులు తరలివస్తారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.


జాతరకు హాజరైన భక్తులు


స్కేటింగ్ చేసుకుంటూ యాత్ర చేస్తున్న సోనీచౌరాసియా

యోగా, ఆధ్యాత్మికతను విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యం

- కాశీకి చెందిన సోనీ చౌరాసియా
- వారణాసి నుంచి వారణాసి వరకు స్కేటింగ్ యాత్ర

పలాస, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): యోగ, ఆధ్యాత్మి కత, ఆయుర్వేదం విశ్వవ్యాప్తం చేయడమే తన లక్ష్యమని ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం కాశీ పట్టణానికి చెందిన సోనీ చౌరాసియా అన్నారు. ఇదే ఉద్దేశంతో వారణాసి నుంచి వారణాసి వరకు 10,550 కిలోమీటర్లు స్కేటింగ్ యాత్ర చేపట్టానన్నారు. ఈ మేరకు ఆమె శనివారం రాత్రి నెమలికొండ దత్తాశ్రమం వద్దకు చేరుకుని విశ్రాంతి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. జనవరి 20న తన స్కేటింగ్ యాత్ర ప్రారంభమైందని, మే 12 నాటికి పూర్తి చేయాలని సంకల్పించామన్నారు. ఈమె వెంట భర్త డాక్టర్ సచిన్‌రొహిల్లా, ఆధ్యాత్మిక గురువు రాజేష్‌డోగ్రా ఉన్నారు. వీరు ఆమె స్కేటింగ్ చేస్తుండగా వెనుక కారులో అనుసరిస్తున్నారు. పలాస చేరుకున్న సోనీ చౌరాసియాను ఆర్ఎస్ఎస్ ప్రతినిధి కిషోర్ కలుసుకొని అభినందించారు. ఆమె యాత్ర విజయవంతం కావాలని స్థానికులు కోరుకున్నారు. గతంలో కూడా ఈమె శ్రీనగర్ నుంచి కన్యా కుమారి వరకు స్కేటింగ్ యాత్ర విజయవంతంగా పూర్తిచేసిన రికార్డు ఉంది.

ఇవేం ప్లాట్లు?

(ఐదో పేజీ తరువాయి)

రోడ్డు కూడా పూర్తి చేయలేకపోయారు. ప్లాట్లు విభజించకుండానే డ్రా వేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రహదారులు, కాలువలు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు పార్కులు, షాపింగ్ మాల్స్ అన్నీ కట్టి అభివృద్ధి చేస్తామని బ్రోచర్లలో అందంగా తీర్చిదిద్దినా ఆ మేరకు ఒక్క పనీ కూడా జరగలేదు. దీనిపై దరఖాస్తు దారులు ప్రశ్నిస్తే.. బ్రోచర్లలో ఉన్న విధంగానే ప్లాట్లు కేటాయిస్తామని, అందులో ఉన్న నెంబర్లు మీరే చూసుకోవాలని సుడా అధికారులు సమాధానం చెబుతున్నారు. ఇప్పటికైనా స్థలాలను చదును చేయాలని, ప్లాట్లుగా విభజించి హద్దు రాళ్లు పాతాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.


కమ్మసిగడాం జాతరకు పోటెత్తిన జనం

రణస్థలం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): రణస్థలం మండలం కమ్మసిగడాంలో మహాలక్ష్మి తల్లి జాతరకు జనం పోటెత్తారు. శుక్రవారం నుంచి ఉత్సవాలు ప్రారంభం కాగా.. రెండో రోజు శనివారం కూడా సంబరాలు అంబరాన్ని తాకాయి. జిల్లాతో పాటు విజయనగరం, విశాఖపట్నం జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు. భక్తుల వినోదం కోసం ఆలయ కమిటీ నిర్వాహ కులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పా టు చేశారు. స్థానిక ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పర్యవేక్షించారు. జాతర ప్రాంగణంలో కోలాహలం నెలకొంది.

అటవీ ఉత్పత్తులు.. తగ్గుతున్నాయ్!

(ఐదో పేజీ తరువాయి)

చెక్కను గిరిజనులు సేకరించేవారు. ప్రస్తుతం నరమామిడి చెట్లు లేక 50 క్వింటాళ్లు కూడా రావడం లేదని జీసీసీ అధికారులు చెబుతున్నారు. గిరిజనులు సేకరిస్తామన్నా.. చెట్లు లేని పరిస్థితి నెలకొందన్నారు.

● అడవుల్లో లభించే ఉసిరికాయల చెట్లు కూడా కనిపించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు నరికి ఉసిరికాయలు సేకరిస్తున్నారు. దీంతో చెట్లు మళ్లీ చిగురించక.. ఉసిరి పంట కూడా కరువవుతోంది.

గతంలో గిరిజనులు సేకరించే అడ్డాకులకు భలే గిరాకీ ఉండేది. ప్రస్తుతం ప్లాస్టిక్ వినియోగం పెరగడంతో అడ్డాకులకు డిమాండ్ తగ్గింది. దీంతో అడ్డాకుల సేకరణపై గిరిజనుల్లో ఆసక్తి సన్నగిల్లుతోంది. అలాగే అధికంగా ఔషధాలకు వినియోగించే కొండ తామర జిగురు కూడా ఎక్కడా కనిపించడం లేదు. మందస, మెళియాపుట్టి, నందిగాం తదితర ప్రాంతాల్లో ఒకప్పుడు విరివిగా ఉన్న ఈ చెట్లు.. ప్రస్తుతం కనుమరుగయ్యాయి. చింత, కుంకుడు చెట్లు కూడా ముదిరిపోవడంతో ఉత్పత్తులు తగ్గుతున్నాయి. ఒకప్పుడు లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించేవారు. ప్రస్తుతం ఏడాదికి జీసీసీ ద్వారా 500 క్వింటాళ్ల కుంకుడు కాయలు, 2,500 క్వింటాళ్ల చింతపండు సేకరిస్తున్నారు. కొండచీపుర్లు కూడా ఏడాదికి పది వేల కట్టలు మాత్రమే సేక రిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. అటవీ ఉత్పత్తులు తగ్గడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవుల్లో మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. కూటమి ప్రభు త్వం స్పందించి అటవీశాఖ ద్వారా ఔషధాలకు వినియోగించే మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

'తితలీ' తర్వాత తగ్గాయి..

తితలీ తుఫాన్ సమయంలో చాలా చెట్లు నేల కొరగడంతో అటవీ ఉత్పత్తులు తగ్గాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గిరిజనుల పంటలకు గిట్టుబాటు ధర పెంచింది. ఈ నేపథ్యంలో పంటలపై గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నాం. కుంకుళ్లు, చింతపండు, కొండ చీపుర్లు, నరమామిడిచెక్కను పాతపట్నం జీసీసీ నుంచి సేకరిస్తున్నాం.

-నరసింహులు, జీసీసీ మేనేజర్, పాతపట్నం

భక్తిశ్రద్ధలతో భీష్మ ఏకాదశి పూజలు

భీష్మ ఏకాదశి సందర్భంగా జిల్లాలోని వివిధ విష్ణు, శివాలయాల్లో శనివారం భక్తులు ఘనంగా పూజలు చేశారు. తులసీ దళార్చనలు, శోభాయాత్రలు, కల్యాణోత్సవాలు నిర్వహించారు. వేకువజాము నుంచే ఆలయాల్లో భక్తులు బారులుతీరారు. వైష్ణవాలయాల్లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. - (ఆంధ్రజ్యోతి బృందం)



శ్రీకాకుళం కల్చరల్: నారాయణ తిరుమలలో శోభాయాత్ర


శ్రీకాకుళం కల్చరల్: లక్ష తులసీ దళార్చనలో పాల్గొన్న మహిళలు


సరుబుజ్జిలి: పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


గార: శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం


ఇచ్ఛాపురం: పూజలందుకుంటున్న జగన్నాథుడు


హిరమండలం: జగన్నాథ స్వామి ఆలయంలో దీపారాధన


టెక్కలి: లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుంటున్న భక్తులు


హరిపురం: చందనాలంకరణలో మందస వాసుదేవ పెరుమాళ్


నందిగాం: సుబ్బమ్మపేటలో లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుంటున్న భక్తులు


జలుమూరు: శ్రీముఖలింగంలో పార్వతీ పరమేశ్వరుల గ్రామోత్సవం

నూతన కార్యవర్గం

అరసవల్లి/గుజరాతిపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్జీవో హోమ్‌లో పంచాయతీ కార్యదర్శుల జిల్లా సంఘం ఎన్నికలు శనివారం జరిగాయి. నూతన అధ్యక్షునిగా మెట్ట అమరనాథ్, జనరల్ సెక్రటరీగా గొండు తిరుమలరావు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వై.జ్యోతి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.రాము, ట్రెజరర్‌గా వైఎస్సార్ మూర్తి, జాయింట్ సెక్రటరీలుగా పోలాకి మోహన్, కె.వినోద్, బి.రామకృష్ణ, ఎం.ప్రహ్లాద్, వైస్ ప్రెసిడెంట్లుగా జి.శ్రీనురెడ్డి, పి.సోమేశ్వరరావు, బెహరా హిమబిందు, ఎం.శాంతకుమారి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా బడగల పూర్ణచంద్రరావు, బి.నవీన్ వ్యవహరించారు. నూతన కార్యవర్గాన్ని ఏపీ ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం అభినందించారు.

సమ సమాజమే లక్ష్యంగా యువత పోరాడాలి

అరసవల్లి, ఫిబ్రవరి8(ఆంధ్రజ్యోతి): కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి పాలన సాగిస్తున్న బూర్జువా పార్టీలను సాగనంపేందుకు యువత కదిలి రావాలని... సమ సమాజ స్థాపనే లక్ష్యంగా పోరాడాలని ఏఐవైఎఫ్ జాతీయ మాజీ కార్యదర్శి జి.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభల్లో భాగంగా మూడో రోజు శనివారం అరసవల్లిలో గల ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రతినిధుల సభలో ఆయన మాట్లాడారు. చట్ట సభల్లో నేరస్తులు ఉంటే సామాన్యులకు న్యాయం జరుగదన్నారు. యువత రాజకీయాల్లోకి వచ్చి... ప్రజల పక్షాన పోరాడాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని మాట ఇచ్చా రని... ఈ తొమ్మిది నెలల్లో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పగలరా...? అని ప్రశ్నించారు. ఆహార పదార్థాల కల్తీతో ప్రతి 100 మందిలో 26 మంది కేన్సర్‌తో బాధ పడుతున్నారని మెడికల్ రిపోర్టులు చెబుతున్నాయని గుర్తు చేశారు. ఆహార పదార్థాల కల్తీపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్రబాబు, రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, నాయకులు గీత, పి.సంతోష్‌కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్, రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్‌బాబు, చాపర సుందరలాల్, సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈశ్వరయ్య

శ్రద్ధగా చదువుకోండి

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): పబ్లిక్ పరీక్షల కోసం పదో తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదవాలని ఎంఈఓ-2 ఎస్.విశ్వనాథం అన్నారు. శనివారం ఇచ్ఛాపురం జీహెచ్ఎస్, శాసనాం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు గణితంపై భయం పోయేలా సూచనలు చేశారు. ఎక్కువ మార్కులు సాధించడానికి మెలకువలు తెలియజేశారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. బిల్స్ పీఎంశ్రీ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. పి.శాసనాం ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించి.. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్ఎంలు ఎన్. విశ్వనాథం, ఎ.చిరంజీవి పాల్గొన్నారు.

ఘనంగా సెయింట్ జూడ్స్ వార్షికోత్సవం

గుజరాతీపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): నగరంలోని విశాఖ కాలనీలో గల సెయింట్ జూడ్స్ పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ బి.చంద్రమోహన్ అధ్యక్షత వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.సురేఖ, కె.సోమేశ్వరరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

‘తండేల్’ రచయితకు సత్కారం

రణస్థలం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా మత్స్యకారులకు సంబంధించిన ఇతివృత్తంతో వచ్చిన ‘తండేల్’ చిత్రం ప్రేక్షకాదరణ పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా రచయిత శ్రీకాకుళం జిల్లాకు చెందిన వ్యక్తి కావడం విశేషం. ఈ నేపథ్యంలో శనివారం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రచయిత కార్తీక్‌ను ఎంపీ కలిశెట్టి సన్మానించారు.


కార్తీక్‌ను సన్మానిస్తున్న ఎంపీ



చింతామణికి బంగారు హారం

కవిటి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): కవిటిలోని చింతామణి అమ్మవారికి డి.గొనపపుట్టుగ గ్రామానికి చెందిన బెండి గాయత్రి, ఫల్గుణ కుమార్ దంపతులు శనివారం రెండు తులాల బంగారు హారాన్ని కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.లక్ష్మణరావు, బి.రమేష్, ఎ.మధు, పి.శేఖర్, బి.సురేష్, బి.రంగారావు పాల్గొన్నారు.


హారాన్ని అందజేస్తున్న దాతలు

‘తెలుగు వెలుగు’ అధ్యక్షునిగా తిప్పన

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులుగా తిప్పన ధనుంజయ రెడ్డి నియమితులయ్యారు.



అభివృద్ధికి సహకరించండి

బూర్జ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): బూర్జ, సరుబుజ్జిలి మండలాల పరిధిలో థర్మల్ పవర్ ప్లాంట్ ప్రతిపాదన శ్రీకాకుళం జిల్లా వాసుల అదృష్టంగా భావించాలని మార్క్‌ఫెడ్ డైరెక్టర్ అనెపు రామకృష్ణనాయుడు అన్నారు. శనివారం మండల టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లా వెనుకబాటును దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే రవికుమార్ ఎంతో కృషి చేసి రూ.మూడు వేల కోట్ల పెట్టుబడితో థర్మల్ పవర్‌ప్లాంట్‌ను నియోజకవర్గానికి తీసుకొచ్చారన్నారు. అవగాహనా లోపంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. గిరిజనులు భయపడవద్దన్నారు.



క్రైం కార్నర్

చెరువులో జారిపడి రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి మృతి



కోటేశ్వరరావు(ఫైల్)

పలాస, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): కాశీబుగ్గ రాధాకాంత చెరువులో ప్రమాదవశాత్తు జారిపడి వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి చిగులపల్లి కోటేశ్వర రావు (45) శనివారం మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. కోటేశ్వరరావు కుటుంబం తో కలిసి కాశీబుగ్గలో ఉంటున్నారు. అంజనేయ స్వామి మాలధారణ చేసిన ఈయన సమీపంలో ఉన్న చెరువుకి స్నానానికి వెళ్లి అందులో దిగి గల్లంతయ్యాడు. దీనిని గమనించిన స్థానికులు పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. గజ ఈతగాళ్ల సాయంతో చెరువులో గాలించారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో మృత దేహం తేలియాడుతుండగా స్థాని కులు గుర్తించారు. గజ ఈతగాళ్లు బయటకు తీశారు. కోటేశ్వరరావుకు భార్య నాగరత్నం, 8వ తరగతి చదువుతున్న కుమారుడు ఉన్నాడు. కోటేశ్వరరావు మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పి.సూర్యనారాయణ తెలిపారు.

చెన్నైలో వలస కూలీ..



సింహాచలం(ఫైల్)

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి) మర్రిపాడు పంచాయితీ శెలగ పేటకు చెందిన తామాడ సింహాచలం (54) చెన్నైలో మృతి చెందాడు. జీవనోపాధి కోసం చెన్నై వలస వెళ్లిన సింహాచలం పైప్ లైన్ పని చేస్తున్నాడు. శనివారం పనిచేస్తుండగా మట్టి జారిపడి అతనిపై పడడంతో మట్టి కింద ఉండిపోయి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. సింహాచలం మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

చికిత్స పొందుతూ వ్యక్తి..

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): పట్టుపురం గ్రామానికి చెందిన గుడ్ల రామా రావు(55) శ్రీకాకుళం రిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందినట్లు ఎస్ఐ ఎ.వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. రామారావు గతనెల 28న సాయంత్రం భార్య తవిటమ్మకు మద్యం సేవించేందుకు డబ్బులు అడిగాడు. ప్రతిరోజూ ఇలా నేను కూలి చేసి సంపాదించిన డబ్బులతో నీవు మద్యం తాగితే కుటుంబాన్ని ఎలా పోషిస్తామని మందలించింది. ఈ నేపథ్యంలో మనస్తాపానికి గురైన రామారావు ఇంటి వెనకాల పొలం కోసం ఉంచిన పురుగుల మందును సేవించాడు. వెంటనే అటుగా వెళుతున్న కుమారుడు చూసి ఆ డబ్బాను తీసి పారవేసి విషయాన్ని తల్లికి చెప్పాడు. వెంటనే అతడిని తొలుత కోటబొమ్మాళి సామాజిక ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): నౌపడ-వెంకటాపురం మార్గంలో శెలగపేట వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సున్నాపల్లి గ్రామానికి చెందిన కొండాల గణేష్‌కు గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. గణేష్ వజ్రపు కొత్తూరు మండలం కంబాలరాయుడు పేట గ్రామంలోని దేవుని దర్శనానికి కుటుంబ సభ్యు లతో ద్విచక్ర వాహనంపై వెళుతూ మార్గమధ్యంలో శెలగపేట వద్ద వ్యాన్‌కు ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. గాయాలైన అతడికి చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నౌపడ ఎస్ఐ నారాయణ స్వామి తెలిపారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా 'సిరిపురం' బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న సిరిపురం తేజేశ్వరరావు

గుజరాతీపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన సిరిపురం తేజేశ్వరరావు శనివారం 80 ఫీట్ రోడ్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో తాజా మాజీ అధ్యక్షుడు బి.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శవ్వాన ఉమామహేశ్వరి, ఏబీజీ నాయుడు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సలాన రాఘవరావు, చింతపల్లి దుర్గారావు గాంధీ, పాలవలస వైకుంఠరావు పాల్గొన్నారు.

బీజేపీ విజయోత్సవాలు

గుజరాతీపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీ గెలిచిన సందర్భంగా స్థానిక ఏడు రోడ్ల కూడలిలో ఆ పార్టీ నేతలు విజయోత్సవాలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి, సీట్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, మాజీ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంబీజీ నాయుడు, జాతీయ కౌన్సిల్ సభ్యులు చల్లా వెంకటేశ్వరరావు, సీహెచ్.దుర్గారావు గాంధీ, బి.నరేంద్ర చక్రవర్తి, ఆర్.పురుషోత్తం పాల్గొన్నారు.

పలాసలో..

కాశీబుగ్గ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగించిన నేపథ్యంలో శనివారం పలాసలో ఆ పార్టీ నేతలు విజయోత్సవాలు నిర్వహించారు. ఎన్నికల ఫలితాల్లో 48 స్థానాలతో విజయం సాధించిన సందర్భంగా నియోజకవర్గ పార్టీ కన్వీనర్ రామానందస్వామి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. టపాసులు కాల్చి, స్వీట్సు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైశ్యరాజు మోహన్‌రావు, కొర్రాయి బాలకృష్ణ, మాధవరావు, జనార్దనరావు, హరికృష్ణ,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కళలతో సృజనాత్మకతకు పదును



ఎడ్ల గోపాలరావును సన్మానిస్తున్న దృశ్యం

ఆమదాలవలస, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మనలోని సృజనాత్మ కతకు పదును పెట్టేవి కళలేనని వక్తలు అన్నారు. పట్టణంలోని పాలపోలమ్మ గుడి ఆవరణలో ఉభయ రాష్ట్రాల నాటిక పోటీలు కొనసాగుతున్నాయి. రెండో రోజు శనివారం సీనియర్ రంగస్థల కళాకారుడు, పద్మశ్రీ ఎడ్ల గోపాలరావును కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తమ్మినేని విద్యాసాగర్, పేడాడ ప్రతాప్ సత్కరించారు. కార్యక్రమంలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, బీజేపీ కన్వీనర్ పేడాడ సూరప్పనాయుడు, డీసీసీ మాజీ అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు పాత్రుని పాపారావు, కాంగ్రెస్ ఇన్‌చార్జి సనపల అన్నాజీరావు, వైద్యులు దానేటి శ్రీధర్, బొడ్డేపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్‌కు చెందిన కళాకారులు ప్రదర్శించిన 'స్వేచ్ఛ' నాటిక అలరించింది.

వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

జిల్లాలోని వివిధ గ్రామాల్లో ఆధ్యాత్మికత సంతరించుకుంది. భక్తులు శనివారం తెల్లవారు జాము నుంచే పవిత్ర స్నానాలు ఆచరించి విష్ణు ఆలయాలను సందర్శించి పూజలు చేశారు. ఆలయాల వార్షికోత్సవాలు, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

- ఆలయాల వార్షికోత్సవాలు, విగ్రహ ప్రతిష్ఠలు
- హరినామ స్మరణతో మార్మోగిన గ్రామాలు

నేత్రపర్వంగా కోదండరాముని ప్రతిష్ఠ..

టెక్కలి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): నర్సింగపల్లిలో కోదండరామ విగ్రహ ప్రతిష్ఠ శనివారం నేత్రపర్వంగా సాగింది. రాష్ట్ర సాధుపరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద సరస్వతి ఆధ్వర్యంలో అర్చకులు సీతారాముల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేడాడ తిలక్, నందిగాం ఎంపీపీ శ్రీరామ్మూర్తి, టీడీపీ టెక్కలి, నందిగాం మండలాల అధ్యక్షులు బగాది శేషగిరి, పినకాన అజయ్‌కుమార్, తూర్పుకాపు సంఘ నాయకులు డాక్టర్ చిన్నమనాయుడు, పోలాకి చంద్రశేఖర్, సర్పంచ్ రౌతు జయ మోహన్, మాజీ సర్పంచ్ పోలాకి షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు. టెక్కలి పాండవుల మెట్టపై నిరంజనానందగిరి మహరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు.

త్రినాథ స్వామి ఆలయంలో..

పాతపట్నం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): కాగువాడ గ్రామం సోమప్పకాలనీలో త్రినాథస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం లింగధారణ మహోత్సవం నిర్వహించారు. గ్రామస్థులు సామూహికంగా పూజా కార్యక్రమాలు చేపట్టారు. కలశ పూజలో అధికసంఖ్యలో దంపతులు పాల్గొన్నారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయాన్ని విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

వంశధార నదిలో పవిత్ర స్నానాలు

పోలాకి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): భీష్మ ఏకాదశి సందర్భంగా వనితమండలం సమీపంలో వంశధార నదిలో వేలాది మంది భక్తులు శనివారం పవిత్ర స్నానాలు చేశారు. తెల్లవారు జాము నుంచి స్నానాలు ఆచరించి గారమండలం సాలిహుండాంలో జరిగిన యాత్రకు తరలి వెళ్లారు. ఆలయానికి వెళ్లే భక్తులకు ఈదులవలస, మబగాం, కిల్లాం గ్రామాల్లో యువజన సంఘాలు మజ్జిగ, పానీయాలను ఉచితంగా పంపిణీ చేశారు. వనితమండలం వద్ద జీడితోటలో యువజన, ఆర్మీ సంఘాలు ఏర్పాటుచేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గురమణమూర్తి పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు.

పాండవుల మెట్టపై ప్రత్యేక పూజలు

పలాసరూరల్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): భీష్మ ఏకాదశి సందర్భంగా రెంటికోట పాండవుల మెట్టపై శనివారం ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. టీడీపీ పలాస నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకన్నచౌదరి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కుత్తుమ లక్ష్మణరావు, నాయకులు పోలాకి పాపారావు, హోరియా మోహనరావు పాల్గొన్నారు.



పోలాకి: వనితమండలం వద్ద వంశధార నదిలో నుంచి వెళుతున్న భక్తులు

సమసమాజ స్థాపనకు కృషి చేయాలి

హరిపురం, ఫిబ్రవరి8 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మికతతో సమసమాజ స్థాపన జరగాలని, దీనికోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని మాతాజీ వేదాత్మానంద సరస్వతి అన్నారు. బొగాబంద యోగాశ్రమంలో యోగి మాత లక్ష్మీబాయ్ ఆధ్వర్యంలో శనివారం భీష్మ ఏకాదశి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భీష్మాలయం ఆవరణలో శాంతిహోమం చేశారు. రుషికేష్ నుంచి విచ్చేసిన స్వామిని వేదాత్మానంద సరస్వతి ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. ధ్యానం, యాగం ద్వారా ప్రతి ఒక్కరిలో శాంతి కలుగుతుందన్నారు. స్వామిజీ ఈశ్వరస్వామి ఆధ్వర్యంలో గీతాపఠనం, విష్ణు సహస్ర నామ పారాయణం చేపట్టారు. కార్యక్రమంలో శ్రీనివాసనంద, మాతా వరలక్ష్మి, మాతా నెమలమ్మ, డోల తిరుపతిరావు, దుర్యోధన, మోహనరావు తదితరలు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం

నందిగాం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): సుబ్బమ్మపేటలో లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక కల్యాణం శనివారం రాత్రి వైభవంగా జరిగింది. వేదపండి తుల మంత్రోచ్చరణలు, మేళ తాళాలు, భక్తుల కోలాహలం మధ్య స్వామి కల్యాణం కడురమ్యంగా నిర్వహించారు. మాఘ శుద్ధ ఏకాదశి నాడు స్వామి కల్యాణం నిర్వ హించడం ఆనవాయితీ. తెల్లవారుజాము నుంచే స్వామికి అభిషేకాలు, అర్చనలు చేశారు. ప్రముఖ వేద పండితులు చామర్తి శ్రీనివాసాచార్యులు, ఆలయ అర్చకులు కె.రామానుజాచార్యులు నేతృత్వంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కె. రంగనాథన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. భక్తులు అరటి గెలలు కట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు.



నందిగాం: ఆలయ ఆవరణలో భక్తులు ఏర్పాటు చేసిన అరటి గెలలు

సారవకోటలో కలశాలతో ఊరేగింపు

జలుమూరు (సారవకోట), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): సారవకోటలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఉత్సవ విగ్రహాల ఊరేగింపులో మహిళలు కలశాలు పట్టుకుని పాల్గొన్నారు. ఆదివారం స్వామి కల్యాణం నిర్వహిస్తున్నట్లు అర్చకుడు సోమేశ్వరరావు తెలిపారు. భక్తులు పాల్గొనాలని కోరారు.



సారవకోటలో కలశాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు



పాతపట్నం: పూజల్లో పాల్గొన్న భక్తులు



పాతపట్నం: వివిధ వేషధారణలతో కళాకారులు

షిర్డిసాయి మందిర వార్షికోత్సవం

పాతపట్నం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): కొరసవాడ గ్రామంలోని షిర్డీసాయి మందిర 20వ వార్షికోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉదయం 108 కలశాలతో షిర్డీసాయికి అభిషేకం చేశారు. ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. మహిళల కోలాట ప్రదర్శన, వివిధ వేషధారణలతో కళాకారులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే బగ్గు



ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ప్రజల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించేం దుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. కత్తిరివానిపేట క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాం తాల నుంచి ప్రజలు తరలివచ్చి వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో సమస్యలను గాలికి వదిలేశారని, దీంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జలుమూరుకు చెందిన వివిధ గ్రామాల రైతులు ధాన్యం కొనుగోలు చేయాలని వినతిపత్రాలు అందించారు. రోడ్లు వేయాలని, ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేయాలని నరసన్నపేట, సారవకోట మండలాలకు చెందిన పలువురు వినతులు ఇచ్చారు. వినతులు ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న కొందరు సీఎం ఆర్ఎఫ్ నుంచి సాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వద్దు: రవికుమార్



అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ఆమదాలవలస, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణలో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఖరీఫ్ లక్ష్యం పూర్తయిందంటూ.. అధికారులు ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన రవికుమార్ ఫోన్‌లో జిల్లా అధికారు లతో మాట్లాడారు. ఇలా నిర్లక్ష్యం చూపడం మంచి పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కొనుగోలు చేయాలని ఆదేశించారు. పట్టణంలోని 15వ వార్డు పూజా రిపేట వీధిలో మురుగు కాలువ అధ్వా న్న స్థితిలో ఉందని, తక్షణమే సమస్య పరిష్కరించడానికి కృషి చేయాలని జిల్లా సిటిజన్ ఫోరం అధ్యక్షుడు బొడ్డేపల్లి మోహన్‌రావు అర్జీ ఇచ్చారు. శాసనసభ పీయూసీ చైర్మన్‌గా ఎన్నికైన ఎమ్మెల్యే రవికుమార్‌ను నియోజకవర్గ దళిత నాయకులు, వివిధ గ్రామాల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సనపల ఢిల్లీశ్వర రావు, తమ్మినేని చంద్రశేఖర్, గొండు రవి, తంగి గురయ్య, నాగళ్ల మురళీధర్ యాదవ్, బొడ్డేపల్లి విజయ్, తోట రాము పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళాలు

అరసవల్లి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని ఆమదాలవలసకు చెందిన పొడుగు రంగారావు దర్శించుకున్నారు. అనంతరం దివంగత పొడుగు వెంకటరమణ స్మారకార్థం శాశ్వత అన్నదాన పథకానికి రూ.1,00,116 విరాళంగా ఆలయ ఈవో వై.భద్రాజీకి అంద జేశారు. ● శ్రీకాకుళానికి చెందిన మీడూరి ప్రసాదరావు, సుధ దంపతులు అరసవల్లి సూర్యనారాయణ స్వామి శాశ్వత అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళాన్ని ఈవో వై.భద్రాజీకి అందజేశారు. వారిని అర్చకులు వేదమంత్రా లతో ఆశీర్వదించారు. ఈవో స్వామివారి జ్ఞాపికను అందజేశారు.





దాతలకు జ్ఞాపికలను అందిస్తున్న ఆలయ అధికారులు

సంతకాలకే సమావేశాలు పరిమితమా?

మెళియాపుట్టి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ప్రతి మూడు నెలలకు నిర్వహించే సమావేశాలు కేవలం సంతకాలకే పరిమితమవుతున్నాయని, ప్రజా సమస్యలపై చర్చించే అవకాశం లేకుండా పోతోందని వైస్ ఎంపీపీ ఆది నాయుడు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఎంపీపీ ఈశ్వర మ్మ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. అధికారులు సమావేశానికి రాకపోతే సమస్యలను ఎవరికి తెలపాలంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పనులు జరుగుతున్నాయని, అయితే వాటి వివరాలను సభ్యులకు తెలపా ల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అయితే అధికారులే రాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. దీనికి ఎంపీడీవో ప్రసాద్‌పండా స్పందిస్తూ.. సమావేశానికి హాజరుకాని అధి కారులకు నోటీసులిచ్చి కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. వేసవి సమీపించ కుండానే గ్రామాల్లో సమస్య ఉందని, దీనిని పరిష్కరిం చాలని కోరారు. మెళియాపుట్టి- నేలబొంతు ప్రాంతానికి ఆర్టీసీ సర్వీస్ నడిపించాలని కోరారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

జలుమూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సంద ర్భంగా సోమవారం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీహెచ్‌సీ వైద్యాధికారి చల్ల వంశీకృష్ణ కోరారు. ఈ మేరకు ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. 19 ఏళ్లలోపు వారికి ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలన్నారు. మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు ఈ మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు ఈ మాత్రలు మధ్యాహ్నం భోజనం తరువాత పిల్లలుతో నమిలి మింగించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో పద్మావతి, ఆరోగ్య విస్తరణాధికారి చిన్నరాజులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'ఆఫ్‌షోర్'కు అప్పయ్యదొర పేరు పెట్టాలి

పలాస, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): జిల్లా అభివృద్ధితో తనవంతు పాత్ర పోషించిన మహనీయుడు మాజీఎంపీ, దివంగత హనుమంతు అప్పయ్యదొర అని వక్తలు అన్నారు. అప్పయ్య దొర జయంతి సందర్భంగా వైసీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి అప్పలరాజు పూల మాల వేసి నివాళి అర్పించారు. రాజకీయాల్లో విలువలకు కట్టుబడిన వ్యక్తిగా గుర్తింపు పొందారని, ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌కు ఆయన పేరు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శిష్టు గోపి, ఉంగ సాయి, బల్లయ్య, సంతోష్ పాల్గొన్నారు.

పోక్సో చట్టంతో మహిళలకు భద్రత

పాతపట్నం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): పోక్సో చట్టంతో మహిళలకు మరింత భద్రత చేకూరుతుందని, దీనిపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ బి.లావణ్య అన్నారు. బొమ్మిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం 'సంకల్పం'లో భాగంగా అవగాహన కలిగించారు. లైంగిక వేధింపులు ఇబ్బందికర ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొ నేందుకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరికి ఇటువంటివి ఎదురైనా ధైర్యంగా చెప్పాలని, వాటి నుంచి పరిరక్షించేందుకు మీ వివరాలు గోప్యంగా ఉంచి భద్రత కల్పిస్తామన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బీ అతిథి గృహాల సేవలేవీ?

- నిరుపయోగంగా భవనాలు
- శ్రీకాకుళంలో నామమాత్రం
- శిథిలావస్థలో మరికొన్ని..



టెక్కలిలో అసంపూర్తిగా ఉన్న ఆర్‌అండ్‌బీ అతిథిగృహం

టెక్కలి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, న్యాయమూర్తులు జిల్లాలో పర్యటన సందర్భంగా స్థానికంగా కొంతసేపు విశ్రాంతి తీసుకుని వారి విధులకు హాజరవుతారు. దీని నిమిత్తం ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ ప్రాంతాల్లో అతిథి గృహాలను నిర్మించారు. బ్రిటీష్ కాలం నుంచి ఈ వ్యవస్థ ఉంది. నాడు నిర్మించిన పలు భవ నాలే నేటికీ దిక్కవుతున్నాయి. అయితే వాటిలో కొన్ని శిథిలావస్థకు చేరుకోవడంతో సేవలకు దూరంగా ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని వీవీఐపీ సూట్ మినహా మిగిలిన సూట్ల పరిస్థితి దారుణంగా ఉంది. నరసన్నపేటలో అతిథి గృహం ఏడాది కిందట నిర్మించినా సదుపాయాలు నామమాత్రం. రణస్థలం, పలాస, ఇచ్ఛాపురంలో ఉన్న ఆర్‌అండ్‌బీ అతిథి గృహాలు ఎప్పుడో బ్రిటీష్ కాలం నాటివి కావడంతో అవి నిరుపయోగంగా మారాయి. టెక్కలి, సోంపేట, శ్రీకా కుళంలో ఉన్న ఆర్‌అండ్‌బీ అతిథి గృహాలు నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. టెక్కలిలో భవన నిర్మాణానికి 2018లో రూ.69 లక్షలు మంజూరు కాగా సంబంధిత కాంట్రాక్టర్ సుమా రు రూ.18 లక్షలతో కొంతమేర పనులు చేపట్టి మిగిలిన పనులు అర్ధంతరంగా నిలిపివేశారు. మిగిలిన రూ.51 లక్షలతో పనులు చేస్తే తప్ప అతిథి గృహ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు. వైసీపీ ప్రభుత్వం ఆర్‌అండ్‌బీ అతిథి గృహాలపై దృష్టి సారించకపోవడంతో అవి సేవలకు దూరమయ్యాయి. బ్రిటీష్ కాలంలో నిర్మించిన అతిథిగృహాలు కొన్నిచోట్ల పెంకులతో ఉండడం, కొత్త వాటికి నిర్మాణానికి కోట్లలో నిధులు అవసరం కావడంతో అధికారులు సైతం వాటిని పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఈ సదుపాయాలుంటేనే..

అతిథి గృహాలకు సంబంధించి కొత్త భవనాల నిర్మాణంతో పాటు వాచ్‌మెన్, దోబీ, స్కావింజర్ సేవలు అవసరం. అలాగే టీవీ, ఏసీ, టేబుళ్లు, మంచా లు వంటి పర్నిచర్‌తో పాటు బెడ్‌షీట్స్, టవల్స్ డైనింగ్ సెంట్లు, గీజర్ వంటి సౌకర్యాలు అవసరం. అలాగే ఈ భవనాలకు నెలవారి విద్యుత్ బిల్లులు కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఆర్‌అండ్‌బీ అతిథి గృహాలు వినియోగంలోకి వస్తే ఆ శాఖ అధికారులకు ప్రొటోకాల్ ఖర్చులు పెరుగుతాయని ఆర్‌అండ్‌బీ అధికారులు పలు చోట్ల నిర్మాణాలపై ఆసక్తి కనబరచడం లేదన్న వాదనలొస్తున్నాయి. గత ఐదేళ్లలో అతిథిగృహ నిర్మాణ పనులు నత్తనడకన సాగడం, కొన్నిచోట్ల పాత భవనాలను వినియోగించకపోవడంతో ప్రస్తుతం జిల్లాలో ఆర్‌అండ్‌బీ అతిథిగృహ సేవలు అతిథులకు దూరమయ్యాయి. ఇప్పటికైనా వీటి నిర్మాణాలు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకు రావాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఎస్ఈ జామి సుధాకర్ వద్ద 'ఆంధ్రజ్యోతి' ప్రస్తావించగా శ్రీకాకుళం, సోంపేట, టెక్కలి అతిథిగృహాలు నిర్మాణంలో ఉన్నాయని, మార్చిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పలాస, ఇచ్ఛాపురం, రణస్థలం అతిథిగృహ భవనాల నిర్మాణాలకు నిధులు కేటాయింపులు జరగలేదన్నారు.